నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | ఆదివారం 20 అక్టోబర్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

## గ్రూప్-1 అభ్యర్థులపై దాడి దుర్మార్గం

• టీఎన్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణదేవరాయలు

తాండూర్, అక్టోబర్ 19 : హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ నిరుద్యోగ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకొని గ్రూప్-1 వాయిదా వేసి జీవో నంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 29 ఎస్సీ, ఎస్టీ, బీసీలు, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. నిరుద్యోగులు, గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జి దారుణమని మండిపడ్డారు. అరెస్ట్ చేసిన విద్యార్థులు, గ్రూప్-1 అభ్యర్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తేట తెల్లమైందని విమర్శించారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు విద్యార్థులు, నిరుద్యోగులపై పోలీసులు చేసిన దాడికి రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## తాత్కాలిక వంతెన నిర్మించి..ఇబ్బందులు తీర్చి..

తాత్కాలిక వంతెన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ జాబోరే రవీందర్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 19: మండలంలోని గుండి వాగుపై తాత్కాలిక వంతెన నిర్మించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ జబోరే రవీందర్ చొరవతో శనివారం వంతెన నిర్మాణం పూర్తి చేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి వెళ్లేందుకు గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మికి గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

## బాధితురాలికి అండగా ఉంటాం

-ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

జైనూర్, అక్టోబర్ 19: గత నెలలో ఆటో డ్రైవర్ చేతిలో అఘాయిత్యానికి గురైన జైనూర్ మండలం దేవుగూడకు చెందిన బాధితురాలు దవాఖానలో చికిత్స పొంది ఇంటికి రావడంతో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెళ్లి పరామర్శించారు. శనివారం దేవుగూడలో బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితురాలికి అండగా ఉంటామని ప్రభుత్వపరంగా వచ్చే ప్రయోజనాలు అందే విధంగా చూస్తామని నిందితుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాధితురాలికి రూ.10 వేల ఆర్థిక సహాయంతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట జైనూర్ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, బీఆర్ఎస్ యువనాయకులు మేస్రం అంబాజీరావు, మాజీ సర్పంచులు మేస్రం రాహుల్, మేస్రం నాగోరావ్, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత

• రామగుండం సీపీ శ్రీనివాస్

ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్ఐలతో సీపీ శ్రీనివాస్, అధికారులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 19: ఉద్యోగోన్నతులు పొందిన వారికి మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన ఆరుగురిని అభినందించి ర్యాంకు చిహ్నాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచేలా చూడాలని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నిరసన దీక్ష

బెల్లంపల్లి, అక్టోబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఎకరానికి రూ. 15 వేలు రైతుభరోసా ఇస్తామని ప్రకటించి అధికారంలోనికి వచ్చాక ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న దీక్షలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## న్యాయం చేయాలి

బాధితురాలితో మాట్లాడుతున్న ఎస్ఐ

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 19: ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేశాడంటూ ఓ యువతి నస్పూర్‌లోని తన భర్త ఇంటి ముందు బైఠాయించి ఆందోళనకు దిగింది. నస్పూర్ నాగార్జునకాలనీకి చెందిన పెండ్యాల వినోద్‌కుమార్, శ్రీరాంపూర్‌కు చెందిన పెండ్యాల శరణ్య ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. కొంత కాలం తర్వాత వీరి మధ్య గొడవలు జరగడంతో కోర్టులో కేసులు నడుస్తుండడంతో దూరంగా ఉంటున్నారు. ఇటీవలే వినోద్‌కుమార్ తన ఫ్యామిలీతో నాగార్జున కాలనీ నుంచి కలెక్టరేట్ సమీపంలోని న్యూరెడ్డికాలనీకి ఇంటిని మార్చారు. వినోద్‌కుమార్ మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడని తెలుసుకున్న శరణ్య శనివారం అక్కడికి వెళ్లి ఇంటి ముందు బైఠాయించింది. విషయం తెలుసుకున్న సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ ఆమె వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోర్టు పరిధిలో కేసు నడుస్తుండడంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సరికాదని ఆమెకు సూచించారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు లక్ష్మణ్‌సాయి

లక్ష్మణ్‌సాయి

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 19: మంచిర్యాలలోని కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న వేములపల్లి లక్ష్మణ్‌సాయి జాతీయస్థాయిలో జరిగే క్రికెట్ పోటీలకు రాష్ట్రం తరపున ఆడే జట్టులో స్థానం సంపాదించాడు. నవంబర్‌లో బీహార్‌లో జరుగనున్న జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు తెలంగాణ జట్టునుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడు. మంచిర్యాల పట్టణం రెడ్డికాలనీలో నివసించే వేములపల్లి సంజీవ్ (మున్సిపల్ కౌన్సిలర్), పార్వతి దంపతుల కుమారుడు లక్ష్మణ్‌సాయి స్థానికంగా కాలేజీరోడ్‌లో ఉన్న గురు క్రికెట్ అకాడమీలో కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈ నెల 14నుంచి 17వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన స్కూల్‌గేమ్ ఫెడరేషన్ అండర్ 14 క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఆదిలాబాద్ జోన్ జట్టునుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌సాయిని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, డీఈవో యాదయ్య, స్కూల్‌గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ ఫణిరాజా, గురు కోచింగ్ అకాడమీ కోచ్ దుర్గాప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

## కవ్వాల్‌లో అటవీ అధికారుల పర్యటన

బైసన్‌కుంటలో పర్యటిస్తున్న అధికారులు

జన్నారం(దండేపల్లి), అక్టోబర్19: కవ్వాల్ అభయారణ్యంలోని ఘనిశెట్టికుంట, మైసమ్మకుంట, బైసన్‌కుంట, గోండుగూడలో డిప్యూటీ కన్జర్వేటర్ మాధవరావు పర్యటించారు. బైసన్‌కుంట అందాలు తన కెమెరాలో బంధించారు. అటవీ, వన్య ప్రాణుల సంరక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ రవికుమార్, ఎఫ్ఎస్వో కిరణ్మయి, హన్మంతరావు, ఎఫ్‌బీవోలు మక్బుల్, లాల్‌బాయి, సిబ్బంది ఉన్నారు.

ఫారెస్ట్ అధికారులతో డిప్యూటీ కన్జర్వేటర్ మాధవరావు

# భూదాన్ భూమి కబ్జా కనిపించడం లేదా ?

• ప్రభుత్వ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదన్న ఎమ్మెల్యే మాటలు ఉత్తవేనా..! • 10 ఫీట్ల ఎడ్లబండి బాట చూపిస్తే విల్లాలకు పర్మీషన్ ఎలా ఇచ్చారు • 10 ఫీట్ల బాట.. 30 ఫీట్ల గ్రావెల్ రోడ్ ఎలా అయింది..? • ప్రభుత్వ స్థలంలో వేసిన రోడ్డుకు విద్యుత్ పోల్స్ వేసి, కనెక్షన్లు ఎలా ఇచ్చారు • బీఆర్ఎస్ హయాంలో ఈ భూమిని రక్షించేందుకు పోరాడిన గత కలెక్టర్లు • గతంలోని కలెక్టర్లు తప్పు చేశారా.. లేకపోతే ఇప్పడున్న అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారా..! • ఏ మతలాబు లేకపోతే జిల్లా అధికారులు భూదాన్ భూమిని ఎందుకు కాపాడడం లేదు.. • భూదాన్ భూమిలో బీటీ రోడ్డు వేయడానికి డీఎంఎఫ్‌టీ ఫండ్స్ ఇచ్చి.. క్యాన్సిల్ చేసింది కాంగ్రెస్ సర్కార్ కాదా.. ?



భూదాన్ భూమల్లో నుంచి విల్లాలకు వెళ్లేందుకు వేసిన 30 ఫీట్ల గ్రావెల్ రోడ్డు

మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి): ప్రభుత్వ భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ప్రెస్‌మీట్ పెట్టిన ప్రతిసారి చెబుతున్నారు. మా పార్టీ వాళ్లైనా, వేరే పార్టీ వాళ్లైనా ఎవరైనా సరే ఉపేక్షించమంటున్నారు. ఇలా ఎమ్మెల్యే చెబుతున్న మాటలు ఉత్తవేనా అనే సందేహాలు ఏర్పడుతున్నాయి. గర్మిళ్ల శివారు కాలేజీరోడ్‌లో ఏకలవ్య ఆశ్రమం పక్కనున్న భూదాన్ ట్రస్ట్ భూములు కబ్జా అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదనేది అర్థం కావడం లేదు. ఏకలవ్య ఆశ్రమాన్ని ఆనుకొని ఉన్న సర్వే నంబర్లు 707, 708, 65లో దాదాపు 40 ఎకరాల భూదాన్ ట్రస్ట్ భూమి ఉంది. ఇందులో కొంత మొత్తాన్ని ఎంఎహెచ్‌కు, ఇటీవల కాలంలో జైలుకు 12 ఎకరాలు, వైకుంఠధామానికి 4 ఎకరాలు కేటాయించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా భూదాన్ భూముల్లో నుంచి ఓ పైవేట్ విల్లాకు 30ఫీట్ల గ్రావెల్ రోడ్డు వేశారు. ట్రస్ట్ భూమిని ఆక్రమించి రోడ్డు వేస్తే అడ్డుకోవాల్సిన అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ విషయమై కలెక్టర్‌కు పలువురు సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. రైతులు వెళ్లేందుకు ఎడ్ల బండిబాట ఉందంట.. అదే రోడ్డు తప్ప వేరే ఏమీ లేదంటూ వారికి ఆయన సమాధానం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇక ఈ భూమికి పూర్వాపరాలేంటి.. దీన్ని కాపాడాల్సిన అవసరం ఏంటనేది ఒకసారి పరిశీలిస్తే..

**2017నుంచే కబ్జాకు యత్నం..**

**అప్పడున్న అధికారుల తేల్చింది ఏంటి.. ?**

2017వ సంవత్సరం నుంచి ఈ భూదాన్ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ భూముల వెనకాల ఉన్న ఓ పైవేట్ విల్లాకు వెళ్లేందుకు భూదాన్ భూమిలో నుంచి రోడ్డు వేశారు. అప్పటికే అక్కడున్న ఇది ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డును తీసేసి, భూమి చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి మరి విల్లాలకు రోడ్డు తిశారు. అప్పట్లో దీనిపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. కాగా దీనిపై కొందరు అమాయక రైతులతో కోర్టులో కేసు వేయించారు. 20 ఏళ్లుగా వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ఈ భూమిలోని రోడ్డును వాడుకుంటున్నామని పిటిషన్ వేయించారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే ఆ పిటిషన్‌లో 10 ఫీట్ల రోడ్డు మాత్రమే ఉన్నట్లు పిటిషనర్లు స్పష్టంగా పేర్కొన్నారు. కాగా దీనిపై కోర్టు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. కేసు వేసిన పిటిషనర్లను పిలిపించి, స్థానికుల సమక్షంలో గ్రామ నక్షాను అనుసరించి సర్వే చేసింది. ఈ సర్వేలో ఇక్కడ ఎలాంటి రోడ్డు లేదంటూ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ తేల్చి చెప్పారు. దీంతో అప్పడున్న తహసీల్దార్ రామచంద్రయ్య హైకోర్టులో కౌంటర్ ఫైల్ చేశారు. ''రైతులు చెబుతున్న సర్వే నెంబర్ 716, 717, 719 భూములు వ్యవసాయ భూములు, 772 సర్వే నంబర్‌లో ఉంది వ్యవసాయేతర భూమి. ఈ భూములను ఓ కమర్షియల్ విల్లాల కోసం ఉపయోగిస్తున్నారు. ఆ విల్లాలకు వెళ్లడానికి సర్వే నంబర్ 707, 708 భూదాన్ భూముల్లో నుంచి రోడ్డు ఉందని బ్రోచర్లు వేశారు. వాస్తవానికి అక్కడ ఎలాంటి రోడ్డు లేదు' అని కోర్టులో కౌంటర్ వేశారు.




విల్లాలకు వెళ్లేందుకు ఏకలవ్య ఆశ్రమం పక్కనున్న భూదాన్ భూమి రోడ్డునే చూపిస్తున్న బ్రోచర్

**కలెక్టర్ భారతీ హోలికేరి పోరాటం..**

విషయం కోర్టులో ఉండగానే ఆ రియల్టర్లు రైతుల పేరు చెప్పి రోడ్డును పున: ప్రారంభించారు. దీంతో అప్పడున్న కలెక్టర్ భారతీ హోలికేరి అది భూదాన్ భూమి అని దాని చుట్టూ కంచె ఏర్పాటు చేయించారు. దీంతో ఆ రియల్టర్లు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్న కోర్డు ఆదేశాలను ధిక్కరించారంటూ కలెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టు జిల్లా కలెక్టర్‌పై చర్యలను ఆదేశించింది. ఈ క్రమంలో విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ కంటెంట్ ఆఫ్ కోర్టు కేసుపై అప్పీల్‌కు వెళ్లారు. భూదాన్ ట్రస్ట్ భూమిలో రోడ్డు లేదని తగిన సాక్షాధారాలన్నీ సమర్పించారు. దీంతో హై కోర్టు కలెక్టర్‌తో ఏకీభవిస్తూ భూదాన్ ట్రస్ట్ భూములకు సంబంధించిన అన్ని కేసులను కొట్టివేసింది. రోడ్డుకు సంబంధించిన సివిల్ డిస్ప్యూట్స్ అన్నింటిని లోకల్ సివిల్ కోర్టులో తేల్చుకోవాలని ఆదేశించింది. ఈ విషయం ఇలా ఉండగానే కలెక్టర్ మారడంతో అక్రమార్కులు మరోసారి వేసిన కంచెను తొలగించి రోడ్డు వేశారు. దీనిపై అప్పుడున్న కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఆయన కూడా రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో మరోసారి 2024 ఫిబ్రవరి, మార్చి నెలలలో మధ్యలో మారోసారి కంచె వేయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పని చేసిన ఈ ఇద్దరు కలెక్టర్లు భూదాన్ భూమి కబ్జా కాకుండా కంచెలు వేయించారు.

**ఎన్నికల హడావుడిలో పని కానిచ్చేశారు..**

ఇక మొన్న జరిగిన ఎంపీ ఎన్నికలకు ముందు కలెక్టర్ సంతోష్ వేయించిన కంచెను సైతం మరోసారి తొలగించి రియల్టర్లు, ఈ సారి సొంత ఖర్చులతో పటిష్టమైన గ్రావెల్ రోడ్డు వేశారు. దీనిపై ఇప్పుడున్న కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదులు చేసినా ఎలాంటి స్పందన లేదని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. గతంలో ఉన్న కలెక్టర్లు భారతి హోలికేరి, బదావత్ సంతోష్‌కు కనిపించిన భూదాన్ భూముల కబ్జా ఇప్పుడున్న కలెక్టర్‌కు ఎందుకు కనిపించడం లేదంటూ వాపోతున్నారు. గతంలో ఉన్న కలెక్టర్లు తప్పు చేశారా.. లేకపోతే ఇప్పుడున్న అధికారులు ఈ విషయాన్ని అంత సీరియస్‌గా తీసుకోవడం లేదా అనేది అర్థం కావడం లేదంటున్నారు. ఏ మతలాబు లేకుండా ఎందుకు మిన్నకుండిపోతారు.. పెద్ద మొత్తంలో ఆమ్యాయ్యాలు తీసుకొని అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవేళ కలెక్టర్ చెబుతున్నట్లు అది పొలాలకు వెళ్లే ఎడ్లబండి బాటైతే.. ఆ రోడ్డు 10ఫీట్లు ఉందని ఫిటిషనర్లే కోర్టుకు చెప్పారు. మరి అలాంటప్పుడు 10ఫీట్లు ఉన్న ఆ మట్టి రోడ్డు ఇప్పుడు 30 ఫీట్లు గ్రావెల్ రోడ్డుగా ఎలా మారింది... కబ్జా కాకుండానే రోడ్డు సైజ్ పెరిగిందా.. ఇకపోతే అది భూదాన్ భూమి అని తెలిసినా ఆ రోడ్డు పక్కన విద్యుత్‌శాఖ అధికారులు ఏం చూసి కరెంట్ పోల్స్ వేసి, ఎక్కడికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. రైతులకు దానితో వచ్చే ప్రయోజనం ఏంటి. అసలు ఆ రోడ్డు ఆవల ఎన్ని ఎకరాలు సాగవుతుంది. అసలు ఇంతా దర్జాగా ప్రభుత్వ భూమిని కొట్టేయడం వెనక ఉన్న ఆ పెద్ద' హస్తం' ఎవరిది అనేది ఇప్పటికైనా అధికారులు తేల్చాల్సి ఉంది.

**బీటీ రోడ్డు వేసేందుకు డీఎంఎఫ్‌టీ ఫండ్స్..**

ఇక్కడ కొసమెరుపు ఏంటంటే.. భూదాన్ ట్రస్టు భూములను కబ్జా చేసి విల్లాలకు వెళ్లేందుకు వేసిన రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ హయాంలో డీఎంఎఫ్‌టీ ఫండ్స్ రూ.30 లక్షలు కేటాయించారు. కాగా ఎమ్మెల్యే పీఎస్ ఆర్‌కు అది భూదాన్ భూమి రోడ్డు అని తెలియక రోడ్డు ప్రపోజ్ చేశారా..! లేక తెలిసే ప్రపోజ్ చేశారా అన్న విషయం స్పష్టత లేకుండా పోయింది. కాకపోతే డీఎంఎఫ్‌టీ నిధులతో బీటీ రోడ్డు వేసేందుకు అనుమతులు వచ్చిన మరుసటి నెలనే జూలై 22న ఆ పనులను క్యాన్సిల్ చేస్తూ మాడిఫికేషన్ ప్రొసిడింగ్ ఇచ్చారు. భూదాన్ భూమిలో బీటీ రోడ్డు వేసేందుకు ముందు ఎందుకు అనుమతులు ఇచ్చారు. ఆ తర్వాత ఎందుకు క్యాన్సిల్ చేశారు అన్నది తేలాల్సి ఉంది. ప్రభుత్వ భూములను రక్షించే విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పీఎస్ఆర్ భూదాన్ భూమిని రక్షించడంలోనే అంతే కఠినంగా వ్యవహరిస్తారా లేదా అన్నది ఇప్పుడు వేచి చూడాల్సి ఉంది. ప్రభుత్వ భూములను రక్షించే దిశగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. మున్సిపాలిటీ ఎలా అనుమతిచ్చింది..

దీనిపై రోడ్డు నేరుగా వెళ్తున్న హరినిలయ విల్లాల నిర్వహకులను వివరణ కోరగా.. ఇది 8 సంవత్సరాల క్రితం విషయం అన్నారు. ప్రభుత్వ భూమిలో నుంచి రోడ్డు వేసి మీ విల్లా రోడ్డుగా ఎలా చూపిస్తారని ప్రశ్నించగా.. వెంచర్‌కు అనుమతి తీసుకునేప్పుడు మున్సిపాలిటీ వారే మాకు ఆ రోడ్డును చూసి అనుమతులు ఇచ్చారని తెలిపారు. మున్సిపాలిటీ వారు అలా ఎలా అనుమతులు ఇచ్చారు. అసలు అది ఎలా సాధ్యమైందన్నది కూడా ఇప్పుడు తేలాల్సి ఉంది.

## టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

• ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

స్టిక్కర్లను విడుదల చేస్తున్న జడ్జి ఎంవీ రమేశ్, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 19: ఉచిత న్యాయ సహాయం, సలహాల కోసం జాతీయ సేవాధికార సంస్థ తెచ్చిన 15100 టోల్ ఫ్రీ నంబర్, ఆన్‌లైన్ ధరఖాస్తుల కోసం తెచ్చిన https://www.balsa.gov.in/isams వెబ్‌సైట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి ఎంవీ రమేశ్, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో స్టిక్కర్లను విడుదల చేశారు. అంతకు ముందు కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్‌తో కలిసి జడ్జి ఎంవీ రమేశ్ స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బృహమకుమరీలు, తదితరులు ఉన్నారు.

## కృత్రిమ మేధస్సు పాత్ర అత్యంత కీలకం

• ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు

కాగజ్‌నగర్, అక్టోబర్ 19: ప్రపంచ పురోగతిలో కృత్రిమ మేధస్సు పాత్ర చాలా కీలకమైనదని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయ్ బాబు అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ పాఠశాలలో జిల్లా సైన్స్ సెంటర్ కాగజ్‌నగర్ డివిజన్‌లో 'కృత్రిమ మేధస్సు సంభావ్యతలు, ఆందోళనలు' అనే అంశంపై జిల్లాలోని ఎనిమిది, పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ మాట్లాడుతూ కృతిమ మేధస్సుకు మానవత విలువలను నైతిక విలువలను జోడిస్తే ప్రపంచ అభివృద్ధితో కృత్తిమ మేధా పాత్రను నేటి వరకు దేనితోను పోల్చలేమని తెలిపారు. సెమినార్‌లో ప్రథమ బహుమతి ఎం ఐశ్వర్య జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల జనకాపూర్, ద్వితీయ బహుమతి సదా ఫాతిమా ఫాతిమా కాన్వెంట్ ఉన్నత పాఠశాల కాగజ్‌నగర్, తృతీయ బహుమతి టి సాయి ప్రియ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ కాగజ్‌నగర్ సాధించగా వీరికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక గణాంకాల అధికారి జాడి దేవాజి, విద్యాశాఖ అధికారి వాసుల ప్రభాకర్ న్యాయ నిర్ణీతలుగా సత్యనారాయణ భిక్షపతిలో పాల్గొన్నారు

విజేతకు సర్టిఫికెట్ అందిస్తున్న ఇన్‌చార్జి డీఈవో

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

• మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ • అధికారులతో సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

జైపూర్, అక్టోబర్ 19: చెన్నూర్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. శనివారం జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి విద్యుత్‌కేంద్రం అతిథి గృహంలో ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మిషన్‌భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని తెలిపారు. పైప్‌లైన్‌లను సంబంధించిన మరమ్మతులు ఉంటే యుద్ధ ప్రాతిపదికన పునఃరుద్ధరించాలని తెలిపారు. అదే విధంగా అంతర్గత రహదారులు, ప్రభుత్వ ఆదేశాలమేరకు చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణపనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో వంగిన విరిగిన స్తంభాలను తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి, విష జ్వరాలకు సంబంధించి మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దండారీ వేడుకలకు వేళాయే..

• ముస్తాబైన పద్మల్‌పురి కాకో ఆలయం..
• వేలాదిగా తరలిరానున్న ఆదివాసులు
• పదిరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు.
• బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.36 లక్షలతో ఆలయాభివృద్ధి

కాళికోం ఊదుతున్న భక్తుడు(ఫైల్)

ముస్తాబైన పద్మల్‌పురి కాకో ఆలయం

ఆలయంలో కాకో అమ్మవారు

ఆలయం వద్ద గుస్సాడీలు

దండేపల్లి, అక్టోబర్19: తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక ఆదివాసీ గిరిజన దైవ మందిరంగా ప్రసిద్ధిగాంచిన పద్మల్‌పురి కాకో అమ్మవారి ఆలయం దండారీ సంబురాలకు ముస్తాబైంది.మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరం వద్ద ఉన్న ఈ ఆలయానికి ప్రతి యేటా దసరా పండుగ అనంతరం వచ్చే ఆశ్వీయుజ పౌర్ణమి నుంచి ఆరంభమయ్యే దండారీ ఉత్సవాలు దీపావళి అమవాస్య వరకు అంగరంగవైభవంగా కొనసాగుతాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జి